---

మధుర మధురతర మీనాక్షి, కంచిపట్టునా కామాక్షి. మహిని మహిమగల మీనాక్షి, కాశీలో విశాలాక్షి.. ||2||

జాజిమల్లెలా ఘుమఘుమలా జావళీ.... ||2||

లేత సిగ్గుల సరిగమలా జాబిలీ ... అమ్మా మీనాక్షి ఇది నీ మీనాక్షి

వరములు చిలక స్వరములు చిలక కరమున చిలక కలదానా

హిమగిరి చిలక శివగిరి చిలక మమతల చిలక దిగిరావా || మధుర ||

శృంగారం వాగైనది ఆ వాగే పైగైనది ముడిపెట్టే ఏరైనది విడిపోతే నీరైనది

భరతనాట్య సంభరిత నర్తని కూచిపూడినో తకధిమిత

విశ్వనాథుని ఏకవీర ఆ తమిళ మహిళల వలపు కదా

మనసే మధురై కొలువైన తల్లి మా మీనాక్షి ఎదలో యమునై పొంగేటి ప్రేమకి నీ సాక్షి || వరములు ||

అందాలే అష్టోత్తరం చదివించే సొగసున్నదీ సొగసంతా నీరాజనం అర్పించే మనసున్నదీ

మధురసేలు మా తెలుగు నాయకుల మధుర సాహితి రసికతలో

కట్టబొమ్మ తొడగొట్టి లేచినా తెలుగువీర ఘన చరితలలో

తెలుగు తమిళం జతకట్టెనెన్నడో మీనాక్షి మనసు మనసు ఒకటైన జంటకి నీ సాక్షి

|| వరములు || || మధుర ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy